# కాలః కలయతామహం

లెక్కించేవానిలో నేనే కాలాన్ని అన్నాడు కృష్ణుడు . కాలం బ్రహ్మ స్వరూపం అనే మాట సుప్రసిద్ధమే . కాలమే రెండు రకాలు . వ్యవహార కాలం . మహాకాలం . మహాకాలానికి ఆద్యంతాలు లేవు . విభాగాలు లేవు . ఈ విభాగాలన్నీ సాపేక్షాలు . మానవ కల్పితాలు . భూమి పైన రోజు, మరొక గోళం పైన రోజు వేరు వేరు కదా!కాంతి వేగంతొ ప్రయానించే వానికి కాలమే వుండదని ఆధునిక వైజ్ఞానికుల వివరణ . లోకంలో ఏ వస్తువైనా సుఖదుఃఖాత్మకమే . జడభాగం దు"ఖ హేతువు . కాలంలో జడ చైతన్య భేదం లేదు . అందుకే "సర్వాధారః కాలః" అంతుంది తర్కం . ఈకాల గమనాన్ని,కాల ప్రభావాన్ని ఆయాకాలాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపేదే జ్యోతిషం . లోకంలో మనవిగా చెప్పుకునే వస్తువులన్నింటి లోకి అత్యంత విలువైన అంశం కాలం . మనకున్న వస్తువులలో ఏ వస్తువు హ్భగవంతునికి సమర్పిఉంచుకున్నా పెద్ద విశేషమేమి లేదు . ఆయన దృష్టిలో అంతకన్నా విలువైనవి సవాలక్ష ఉంటాయి . అదికాక,అవన్నీ తన సృష్టిలోనివే . కాలం మాత్రం తనకంటే వేరు కానిది . తన స్వరూపమే . తన సృష్టి కాదు . ఆకారణంగా మనకున్న వస్తువులలో మనకున్న కాలం అత్యంత విలువైనది . ఆ కాలాన్ని ఏంతవరకు దైవార్పణ గా మనం వెచ్చించగలుగుతామో,అంతగా దైవానికి సన్నిహితులౌతాము . ఆత్మహితంకరులౌతాము . నాకు ధ్యానం చెయ్యడానికి, నామం చెయ్యడానికి సమయం లేదు అనే వారు కొందరు ఉంటారు . కారు లో ప్రయాణం చెస్తూ పెట్రోలు పొయించుకునే సమయం లేని వాఅనిని ఆభగవంతుడే కాపాడాలి . మానవ జీవనానికి ధ్యానమే ఇంధనం . శరీరానికి ఆహారం ఏలాంటిదో మనసుకి ధ్యానం అల్లంటిది . లోకంలో ఏ వస్తువుకైనా విలువ కట్టేటప్పుడు ఆధారం కాలమే అవుతుంది . మేస్త్రి కట్టిన ఇంతికి చెల్లించే కూలి అతను వెచ్చించే కాలానికే . హోటల్లో టిఫిన్ కు మనం చెల్లించే డబ్బు అది వండు కోడానికి సమయం లేని మనకాలానికే . ఉద్యోగి జీతం తీసుకునేది కాలానికే . పనిచెయ్యని వారుకూడా కాలాన్ని గడిపి జీతం తీసుకుంటారు . ఈ అంశాలన్నింటిని మనం ఆలోచన చెస్తే కాలానికి ఉన్న విలువ మనకి అర్థం అవుతుంది . రైలు ప్రయాణం కంటే విమానం ప్రయాణం ఖరీదు ఎక్కువ . అది బడాబాబుల కాలానికి కట్టే విలువ . ఓడ ప్రయాణాలు తగ్గిపోవడానికి గల కారణం కాలపు విలువే . ఈ దృక్కోణంలో సకాలానికి చేసే పనులి సత్ఫలితాలను అందిస్తే, అకాలంలో చేసేపనులు అకాల వర్షాలలా ముంచేవిగా ఉంటాయి . మంచికి పని చెయ్యవు .

జాతకంలో గ్రహానికి కాలబలం బాగుంటే ఆ గ్రహ దశలలో మనకాలం సద్వినియోగం అవుతుంది . కాలాన్ని వ్యర్థపరిచేవాడు తనజీవితాన్ని తానే నాశనం చెసుకుంతున్న ఆత్మఘాతకుడే . ఈ అంశాలను విశ్లేషించుకుంటే భగవంతుని నిమిత్తం భగవత్ స్వరూపమైన కాలాన్ని ఏక్కువ శాతం వెచ్చించె వ్యక్తి ఆ భగవంతునికి సన్నిహితుడౌతాడు . ఆ భగవంతుని క్రృలు ఆ వ్యక్తి హితకారులౌతాయి . పుట్టిన రోజు పండుగగా,ఉత్సవంగా చేసుకునే స్థాయి నుంచి ఉన్న ఆయువులో ఒకసంవత్సరం గడచిందే అని గుర్తించే స్థాయికి మనం ఎదిగితే అదే నిజమైన ఎదుగుదల . ఆదృక్కోణంలో ఒకరోజు గడచిందంటే మనఖాతాలో ఒక రోజు తగ్గిందని అర్థం . అది ప్రతీ క్షణానికి వర్తిస్తుంది . కానీ, మనలో చాలాఅమంది "కాలక్షేపం" బఠణీలులాగా కాలాన్ని ముందుకు తోయడం కోసం టీవీలు సినిమాలు,జూదాలు,స్నేహాలు,ఏన్నో .... ,అలా వెచ్చించేవారు వారి అనుకునే భౌతికమైన ఎదుగుదలకు వాస్తవమైన ఎదుగుదల ఐన ఆధ్యాత్మికమైన ఎదుగుదలకు దూరమై రెంతికిచెడ్డ రేవళ్ళుగా మిగులుతారు . దేనికైనా లేని విలువ కాలానికి ఉంది . అందుకే భూదేవి, దేవతలు ప్రార్థించాకా రావణాదులను సమ్హరించడానికి విష్ణువు కూడా "కాలం రానివ్వండి" అన్నాడంటే మనం ఏ భగవంతుడినైతే సర్వ శక్తిమంతుడని ప్రార్థిస్తున్నమో ... అతను కూడా కాలానికి వశవర్తి కాక తప్పడం లెదని అర్థమౌతోంది . ఆయన ఏ కాలం కోసం ప్రతీక్షిస్తున్నాడు? దైవభావనలకు బలం పేరిగే గ్రహస్థితులు గల కాలంలో తాను పుట్టడానికి ప్రతీక్షిస్తున్నడు . అదే సందర్భంలో రాక్షస భావాలను బలహీనపరిచే స్థితి కూడా ఆకాలానికి ఉంది . మనం అంటూ ఉంటాము . . . దుష్టుడు దౌష్ట్యాన్ని పెంచుతూ పోతుంటే వాడే సజ్జనునిపై గెలుపొందుతుంటే"కలికాల మహిమ"అని! కానీ ,ఆకలికాలానికి ఆప్రత్యేకత ఎక్కడనుంచి వచింది? గ్రహ ప్రభావాల వల్ల . ఆగ్రహప్రభావాలను అధిగమించడ ఎలా!?

మనకలాన్ని దైవానికి వెచ్చించేస్థితి వల్ల ఆకాలప్రభావాన్ని మనకు అనుకూలంగా మలచుకోగలుగుతాము . అలా మనకాలానికి మనము విలువను ఇస్తే మనవిలువ్వను పెంచుతుంది మనకాలం . ఆ కాల వైచిత్రిని అవగాహన చెసుకోకపోతే మనకు మనమే శత్రువులమౌతామూము .

"ఆత్మైవహ్యాత్మనో బంధుః ఆత్మైవ రిపురాత్మనః"

కాలాన్ని దుర్వినియోగం చేస్తూ విద్యనార్జించవలసిన కాలాన్ని వినోదాలకు వెచ్చించే కుమారుడే ఆ తండ్రికి శత్రువు . అందుకే అన్నారు "పుత్రః శత్రురపండితః" అని . ఆకారణంచేత కాలానికి విలువనిస్తూ తన కాల్లాన్ని తాను ప్రేమిస్తూ తన ఆధ్యాత్మిక ప్రగతికి తన కాలాన్ని

వెచిస్తూ ఉండగలవాడు కలాతీతుడవుతాడు . అంటే, కలికాలాది ప్రభావాలకు లోనుకానివాడౌతాడు . నాకు తోచిన భావనను నేను ఆచరణలో పెడితే నేను సామాన్యుడినే,కానీ, ఆ తోచిన భావన నాకు మేలుచేసేదేనా!? అని గుర్తించే వివేకానికి చోటిస్తే నాకాలాన్ని నేను సద్వినియోగం చేసుకున్న వాడిని అవుతాను . ఏవస్తువునైనా గడచినదానిని వ్యక్తి సాధించగలడు . ఒక్క కాలాన్ని తప్ప . అలాంటి అమూల్యమైన కాలాన్ని సమూలంగా సద్వినియోగం చేసుకుంటే అసాధ్యమనేది ఏదీ ఉండదు . రెండు పనులను ఏకకాలంలో చెయ్యగలిగినవాడు తెలివైనవాడు . మనలౌకిక కార్యాలన్ని లౌకికోపయోగాలే అయితే ఆ లౌకిక కార్యంకోసం వెచ్చించిన కాలమంతా వృధాగ గడిచేదే అవుతుంది . ఉదాహరణకి,25వ తారీకుకి జీతం ఖర్చు అయ్యిపోయె స్థితిలో ఎన్ని సంవత్సరాలు ఉద్యోగం చేసినా చివరకు మిగిలేది శూన్యమే కదా! అదే మోక్షలక్ష్యంతో తాను చేసే ప్రతిపనినీ దైవభావనతో చేయగలిగితే కాలమంతా సద్వినియోగమే . అతిసామాన్యంగా 24 గంటలూ పుణ్యాన్ని వెచ్చిస్తే తప్ప జీవనం ఘడవదు . 24 గంటలూ పాపం చేస్తేతప్ప బతుకే కుదరదు . 24గంతలూ పుణ్యం చేయడం సాధ్యం కాదు . ఆ దృక్కోణంలో పుట్టే సమయానికి సమానస్థితిలో ఉన్న పుణపాపాలకు అంతరం పెరిగి పాపాక్రాంతమైన మనసు చింతాక్రాంతమైన "వృద్ధాస్థవతు చింతాసక్తః" అనే స్థితికి చేరుకుంటోంది . అలా కాకుండా వుండాలంటే ప్రతీ లౌకిక కార్యాన్ని అలౌకిక పరమార్ధ లక్ష్యంతో సమన్వయం చేస్తేఈఆ కాలమంతా సద్వినియోగమవుతుంది . మానసోపచారపూజలో శంకరులవారు ఈవిధాఅనాన్ని వివరిస్తారు .

"ఆత్మాత్వం క్షితిజా మతిః పరిజనాః ప్రాణాః శరీరం గృహం
పూజతే విషయోపభోగరచనా నిద్రా సమాధిస్థితిః
సంచారః పదయోః ప్రధక్షిణ విధిః స్తోత్రాణి సర్వా గిరః
యద్యత్కర్మ కరోతి తత్తదఖిలం శ్రీరామ తేపూజనం"

ప్రాణాలు పరిచారికలు అనడం ద్వారా గాలి పీల్చడం,వినడం భగవంతుని సేవే,శరీరం గృహం అన్నందువలన ఈ శరీర రక్షణ కోసం మందు వాడినా ,ఆహారంతిన్న అదంతా పూజే . తాను అనుభవించే సుగంధాలు,గ్రహించే సుందర శబ్దాలు,స్వీకరించే రుచికరమైన ఆహారాము అన్నీ ఆభగవంతునికి నివేదనారూపమైనవే . నిద్రకుముందు ధ్యానంచేస్తూ నిద్రలో మునిగితే లేచేవరకూ అదేభావన కొనసాగక తప్పదు . మనపిల్లలు దెయ్యాలకథలు విని నిద్రలో కూడా ఆ భావనలతోనే కలవరించడాన్ని చూస్తే ఈ విషయం సుస్పష్టమౌతుంది . నిద్రాసమయమంతా ఆ భగవద్భావనతో కొనసాగడమంటే అదేఒక గొప్ప తపస్సు . ఎంతటి తపస్వికైనా మెలకువగా ఉన్నప్పుడు భగవంతునిపై మనసు నిలపడం సాధ్యం కానటువంటి సమయమది . అందుకే "నిద్రా సమాధి స్థితిః" . అన్నారు శంకరులవారు . భగవంతుడు ఒకచోటవున్నాడు అని గుర్తిస్తే ఆప్రదేశానికి ప్రదక్షిణ అప్రదక్షిణ ఉంటాయి . అంతటా నిండిన భగవంతుని దర్శిస్తే ఎక్కడ సంచరించినా అవన్నీ ప్రదక్షిణలే అవుతాయి . అన్ని అక్షరాలు బీజాక్షరాలని, మంత్రాక్షరాలని బీజాక్షర నిఘంటువు తెలుపుతుంది . అక్షర రహితమైన వాక్యాలుండవు కదా! . కాబట్టి నేనేం మాట్లాడినా స్తోత్రభావన కొనసాగితే లౌకిక కార్యాలన్నీ వ్యక్తి అలౌకిక ఔన్నత్యానికి సధనాలుగానే రూపొందుతాయి . అందుకే మనంచేసేపనులే ఈ ఆలోచనలతో చేస్తే అవితపస్సులౌతాయి . "తప ఆలోచనే"అంటే తపస్సు అని దాత్వర్ధం . అలా సరైన ఆలోచన రావాలంటే "కాలస్వరూపుని" ఆరాధించక తప్పదు . అందుకే కాలోపాసకులైన జ్యోతిషజ్ఞులు

"కాలకాలం మహాకాలం కాలాతీతం నమామ్యహం"

అనేమంత్రాన్ని జపించడం ద్వారా తమకాలాన్నే కాదు,తమదగ్గరకు వచే వారి కాలాన్ని కూడా సద్వినియోగం చేయగలుగుతారు . అదే పాశ్చాత్యసంప్రదాయంలో కాలహంతకులు(టైం కిల్లర్స్" ప్రత్యేకప్రజ్ఞ కలవారుగా గుర్తింపు పొందుతారు . వారు మనకాలాన్నిచంపడానికి వారి కాలాన్ని చంపుకుంటుంటారు . ఈ సంప్రదాయం మనకు లేదు . సంప్రదాయాన్ని పాటిద్దాం. కాలోపాసకులుగా వెలుగొందుదాం .